క్లుప్తంగా

ఎమ్మెల్యే అన్నాను కలిసిన కమిషనర్



గిద్దలూరు రూరల్: స్థానిక నగర పంచాయతీ కమిషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు మంగళవారం నగర పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబును కలిశారు. నగర పంచాయతీ అభివృద్ధికి తన శాయశక్తులా ప్రయత్నిస్తామన్నారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను పలువురు ప్రముఖులు, సిబ్బంది, బీజేపీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

దొనకొండ జెడ్పీ పాఠశాలకు ఎన్‌సీసీ యూనిట్



దొనకొండ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్‌సీసీ యూనిట్ మంజూరు చేసినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కె.నరసింహారావు తెలిపారు. కొత్తగా మంజూరైన యూనిట్‌లోని 25 మంది క్యాడెట్లకు ఎంఈవో ఎస్.సాంబశివరావు తన సొంత నిధులతో టీ షర్టులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీవీ రామాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సక్రమంగా ఉపాధి పనులు



రికార్డులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ శీనారెడ్డి

పెద్దారవీడు: ఉపాధి హామీ పథకం పనులను సక్రమంగా నిర్వహించాలని డ్వామా పీడీ శీనారెడ్డి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీఓ రాజ్‌కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. మండల పరిధిలో రూ.12.50 కోట్లతో పనులు చేపట్టినట్లు వెల్లడించారు. పీడీ మాట్లాడుతూ.. రికార్డులు సక్రమంగా సిద్ధం చేయాలని చెప్పారు. ఏపీడీ నిర్మలాదేవి, ఎస్ఆర్పీ నాగార్జున, డీఆర్పీలు, ఏపీఓ సాంబశివయ్య, అన్నపూర్ణమ్మ, మంత్రునాయక్ పాల్గొన్నారు.

అందుబాటులో వైద్య సేవలు



గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో అందరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యం దక్కుతుందని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య అన్నారు. పట్టణంలోని యాదవ బజారులో ఎంపీయూపీ స్కూల్ ఆవరణలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు పర్చూరి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

త్రిపురాంతకం: రహదారి భద్రతపై వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆర్టీఓ బి.అమర్ నాయక్, ఎంవీఐ మాధవరావు పేర్కొన్నారు. త్రిపురాంతకం మండలం మేడపి టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు రహదారి భద్రతపై తగిన సూచనలు అందించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించనివారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నేషనల్ హైవేపై ప్రమాదాల నివారణకు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

3న మండల సమావేశం

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశహాలులో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అధ్యక్షతన ఫిబ్రవరి 3వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పార్వతి తెలిపారు. మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

జగనన్న సంక్షేమ సారథులు.. వలంటీర్లు

- దేశానికే ఆదర్శం.. వలంటీర్ల వ్యవస్థ
- వలంటీర్ల సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జి శివప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వేదికపై జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

తాళ్లూరు (ముండ్లమూరు): పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంక్షేమ సారథులుగా వలంటీర్లు నిలిచారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కొనియాడారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో బుధవారం సాయంత్రం మండల వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా వలంటీర్ల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సేవాభావంతో, జగనన్నపై అభిమానంతో నిత్యం ప్రజల మధ్యే ఉంటూ మీకు కేటాయించిన కుటుంబాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, మీ రుణం తీర్చుకోలేనిదని బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ఒకటో తేదీ తెల్లారక ముందే తలుపుతట్టి పింఛన్లు అందిస్తున్న వలంటీర్లను కించపరుస్తున్న నారా చంద్రబాబు నాయుడుకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వానొచ్చినా, వరదొచ్చినా, కరోనా కష్టకాలంలోనూ వలంటీర్లు చేసిన సేవలు మరువలేనివన్నారు. అందుబాటులో లేని వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారికి సుదూర ప్రాంతం వెళ్లి పింఛన్‌లు అందజేయడం అభినందనీయమన్నారురు. రానున్న ఎన్నికల్లోనూ సైనికుల్లా పనిచేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని, శివప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని బూచేపల్లి వెంకాయమ్మ పిలుపునిచ్చారు. వలంటీర్లు తెలిపిన సమస్యలపై స్పందిస్తూ పలు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. వలంటీర్లకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా చీమకుర్తి, దర్శిలోని తమ ఇంటి తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటాయన్నారు. సమావేశంలో ఎంపీడీఓ కె.యుగకీర్తి, వైస్ ఎంపీపీ యిడమకంటి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తూము వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ చార్లెస్‌సర్జన్, ఎంపీటీసీ యామర్తి ప్రభుదాసు, నాగలక్ష్మి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదనరెడ్డి, గోళ్లపాటి మోషే, కోటా రామిరెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఆదాం షరీఫ్, ఈఓఆర్డీ కేజీఎస్ రాజు, కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఆవుల రమణారెడ్డి ఆహ్వానం మేరకు విందుకు బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో మద్దతిచ్చి గెలుపునకు సహకరించాలని శివప్రసాద్‌రెడ్డి కోరారు.

సీఎం జగన్‌తోనే న్యాయం

- ఆయన వలనే సేవ చేసుకునే భాగ్యం దక్కింది
- దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున తనకు పోటీ చేసే అవకాశం కల్పించినందువలనే ఎమ్మెల్యేగా గెలుపొంది ఎంతో మందికి సేవ చేసుకునే అవకాశం దక్కిందని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ తనను నమ్ముకున్న వారికి అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఊహించని విధంగా ఎక్కువ శాతం మందిని ఏకగ్రీవంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలుగా చేశానన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేసిన తనకు ఆ పార్టీపై అభిమానంతో 40 వేల మెజార్టీ ఇచ్చి నియోజకవర్గ ప్రజలు ఆదరించారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే తనకు న్యాయం జరుగుతుందన్నారు. తనను ఆదరించిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు మద్దిశెట్టి శ్రీధర్, రవీంద్ర, వాసు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

బోరు ఏర్పాటు చేసిన బూచేపల్లి



ఆశ్రమంలో ఏర్పాటు చేయిస్తున్న బోరు

దొనకొండ: ఆనంద ఆశ్రమంలో బోరు అడుగంటి నీరందకపోవడంతో ఆశ్రమానికి వచ్చే భక్తులు, ఆవులు తాగేందుకు నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన స్పందించి ఆశ్రమంలో బుధవారం బోరు ఏర్పాటు చేయించారు. ఆశ్రమానికి బోరు వేయించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డికి ఆనంద ఆశ్రమంలోని భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. వారికి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని బైరవానందస్వామి కోరారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, చిన్న మంగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసమే జగనన్న సురక్ష

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: అందరి ఆరోగ్యం కోసమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని పట్టణ ఆరోగ్య కేంద్ర ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొత్తం 416 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందించినట్లు వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌తేజ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్-1 షేక్ ఇస్మాయిల్, కమిషనర్ రవీంద్ర, కౌన్సిలర్లు దొడ్డ భాగ్యలక్ష్మి, బుశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్లు పాల్గొన్నారు.

పొదిలి: స్థానిక మూడో సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. 300 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. నూతనంగా మంజూరైన ఆరోగ్య శ్రీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ జి.చెన్నారెడ్డి, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

మార్కాపురం: ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేకంగా ఒక పంచాయతీ కార్యదర్శిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని ఏపీ గ్రామవార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ గురవయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

2న గోశాలకు శంకుస్థాపన



మాట్లాడుతున్న చైర్మన్ బాలమురళీకృష్ణ

మార్కాపురం టౌన్: అన్ని సేవలల్లో గోసేవ గొప్పదని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 2వ తేదీన గోశాలకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని గోవులను గోశాలకు తరలించనున్నట్లు చెప్పారు. దాతలు సహకారం అందించాలని కోరారు. కొండేపల్లి దారిలోని చెన్నకేశవ స్వామి మాన్యంలో స్థలం ఐదేళ్ల లీజుకు తీసుకోనున్నట్లు చెప్పారు. గోశాల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, అధ్యక్షుడిగా చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా పీఎల్‌పీ యాదవ్, గుంటక వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుంటక వనజాక్షి, కార్యదర్శిగా రంగస్వామిగౌడ్‌తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవచూపాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

కంభం: అధికారులు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ప్రజాసమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. చిన్నకంభం సర్పంచ్ రసూల్ మాట్లాడుతూ చిన్నకంభం సచివాలయం పరిధిలో వీఆర్వోగా పనిచేస్తున్న రామయ్య విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని గతంలో అతని పై ఫిర్యాదులు వచ్చినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు స్పందించి అతని పై చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నకంభం పాఠశాలలో విధులకు గైర్హాజరవుతున్న స్వీపర్లపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓను కోరారు. చిన్నకంభం జగనన్న కాలనీలో పైపులైన్ వేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య మాట్లాడుతూ అంబేడ్కర్ భవనం కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చూడాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లిజ్యోతి, ఎంపీడీఓ ప్రసాద్ బాబు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత



మాట్లాడుతున్న చైర్మన్ కృష్ణ

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం అమరజీవి పొట్టి శ్రీరాములు హాల్లో కౌన్సిల్ సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని 35 వార్డుల్లో 40 నుంచి 45 శాతం పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. అలాగే అమృత్ 2.0 ఇడుపూరు లేఅవుట్‌లోని 1, 2, 3, ఇందిరమ్మ కాలనీ నాగులవరం రోడ్డులోని జగనన్న కాలనీలో ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో నాలుగు ప్రధాన ప్రాంతాల్లో మున్సిపల్ స్థలాలను లీజుకు ఇవ్వనున్నట్లు చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. పట్టణంలో ఫాగింగ్ చేయాలని కోరారు. పూర్తయిన గృహాలకు అధికారులు పన్ను విధించి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని, వారిని మరో శాఖకు బదిలీ చేయాలని కమిషనర్‌ను కోరారు. గాంధీ బజారులో శిథిలావస్థకు చేరిన మున్సిపల్ స్కూల్‌ను తొలగించి కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో లీజుకు ఇవ్వాలని కౌన్సిలర్ బుశెట్టి నాగేశ్వరరావు సభ దృష్టికి తెచ్చారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళలకు వెయిటింగ్ హాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి కోరారు. 16వ వార్డు కౌన్సిలర్ హర్షిత మాట్లాడుతూ భగత్‌సింగ్ కాలనీలో నూతనంగా వేసిన బోరుకు పైపులు ఇవ్వాలని, రోడ్లు, డ్రైన్లు కూడా వేయాలని ఆమె కోరారు. పట్టణంలో కుక్కలు, కోతులు బెడద ఎక్కువగా ఉందని కౌన్సిలర్ మొఘల్ సిరాజ్ సభ దృష్టికి తెచ్చారు. సమావేశంలో కౌన్సిలర్లు, కమిషనర్ రవీంద్ర, డీఈ సుబానీ, మేనేజర్ శ్రీనివాసన్, ఆర్ఓ రంగారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రసూల్, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సొమ్ము అందజేత

దొనకొండ: మండలంలోని తెల్లబాడు గ్రామంలో రేపూడి యోబు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. వైఎస్సార్ బీమా పథకం కింద మట్టి ఖర్చుల కోసం ప్రభుత్వం అందించిన రూ.10 వేల నగదును గ్రామ సర్పంచ్ యామిని బాలిరెడ్డి మృతుని భార్య నాగమణికి అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు యామిని శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీను, వలంటీర్ పాల్గొన్నారు.

రేపు మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణస్వీకారం



ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఏఎంసీ చైర్మన్ తదితరులు

మార్కాపురం: మార్కాపురం ఏఎంసీ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ ఈనెల 2వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు మార్కెట్‌యార్డులో నిర్వహించనున్నట్లు చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీ బేగ్ తెలిపారు. తనతోపాటు వైస్ చైర్మన్‌గా పానుగంటి మురళీ, డైరెక్టర్లుగా నియమితులైన డాక్టర్ ఎస్ మగ్బుల్ బాషా, పిన్నిక లక్ష్మి ప్రసాద్, ఇల్లూరి శారద, తూంపాటి అంజనేయులు, పేరూరి లక్ష్మీదేవీ, షేక్ నూర్జహాన్, ఓర్సు పత్తెమ్మ, వేశపోగు రాజు, కోల వసంతకుమారి, శ్రీరాం అంకమ్మ, చక్క సత్యనారాయణ, ఊటుకూరి సురేష్, కర్న రమాదేవీలు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి ఎమ్మెల్యేతో పాటు ఆయన సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డిని నివాసంలో కలిసి డైరెక్టర్లు సన్మానించారు. వైస్ చైర్మన్ పానుగంటి మురళీ, ఊటుకూరి సురేష్, సత్యనారాయణ తదితరులు ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణను సన్మానించారు. ఆర్యవైశ్య ప్రముఖులు వాసవీ రంగయ్య, బచ్చు జనార్దన్, కౌన్సిలర్ కొత్త కృష్ణ, జి.రత్నంశెట్టి, ఎన్ బద్రీ, రమేష్, డీలర్ శ్రీనివాసులు, ధర్మకర్త సురేష్ పాల్గొన్నారు.

సంఘం పటిష్టతకు ఐక్యంగా కృషి చేయాలి



మీరావలిని సన్మానిస్తున్న సంఘ సభ్యులు

పొదిలి: దూదేకుల, నూర్‌బాషాల సమస్యలు పరిష్కరించి సంఘ పటిష్టతకు కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని దూదేకుల, నూర్‌బాషా సంఘ జిల్లా అధ్యక్షుడు షేక్ మీరావలి కోరారు. బుధవారం స్థానిక మండల శాఖ అధ్యక్షుడు డీఎం పీరా అధ్యక్షతన సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల్లో నూతన కార్యవర్గ కమిటీల ఎంపికకు తీర్మానించారు. అనంతరం మీరావలిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు, కార్యవర్గ సభ్యులు ఎ.బాదుల్లా, వాడపల్లి మస్తాన్, చెట్లూరి మీరావలి, షేక్ ఇస్మాయిల్, జిల్లా కార్యదర్శి ఎస్‌కే ఖాశీం, గౌరవాధ్యక్షుడు ఎస్‌కె.మీరామొహిద్దీన్, జిల్లా కోశాధికారి ఎస్‌కె.మురళీబాబు, షేక్.మస్తాన్, షేక్.మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ, ఈసీకి సన్మానం



ఎంపీడీఓ, ఈసీని సన్మానిస్తున్న ఉద్యోగులు

కొనకనమిట్ల: మండల ఎంపీడీఓగా పనిచేసిన అద్దంకి శ్రీనివాసమూర్తి, ఉపాధి హామీ పథకంలో ఈసీ శ్రీనివాసరెడ్డి అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందడం అభినందనీయమని ఏపీఓ బుల్లెన్నరావ్ పేర్కొన్నారు. బదిలీల్లో భాగంగా ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి గుంటూరు జిల్లాకు, ఈసీ శ్రీనివాసరెడ్డి పుల్లలచెరువు మండల ఏపీఓగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మండల ఉపాధిహామీ పథకం కార్యాలయంలో వారిని సన్మానించారు. విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వైపాలెంలో వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపాడు. స్థానిక త్రిపురాంతకం రోడ్డులోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న సమావేశంలో పార్టీ శ్రేణులను చంద్రశేఖర్ పరిచయం చేసుకుంటారని పేర్కొన్నారు. స్థానిక రాజీవ్ అతిథి గృహం నుంచి బైక్ ర్యాలీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆత్మీయ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

నేడు ఆసరా చెక్కులు పంపిణీ

దొనకొండ: వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా గురువారం 4వ విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సచివాలయం-1 ఆవరణలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో 623 గ్రూపుల్లోని 6,214 మంది సభ్యులకు రూ.4.52 కోట్ల విలువైన చెక్కులు అందజేస్తారన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి హాజరై చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ కోరారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి



పోటీలను ప్రారంభిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎంఈఓ నాయక్

మార్కాపురం: విద్యార్థులు క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం పట్టణ శివార్లలోని ఓంసాయి వికాస్ విద్యానికేతన్‌లో ప్రైవేట్ స్కూల్స్ ఇంటర్ స్కూల్స్ కాంపిటీషన్ పోటీలను ఎంఈఓ రాందాస్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. కబడ్డీ, చెస్ పోటీలను ఆయన ప్రారంభించారు. మొత్తం 12 పాఠశాలల నుంచి కబడ్డీ విభాగంలో 21 టీములు, చెస్‌లో జూనియర్, సీనియర్ విభాగంలో 70 మంది పాల్గొన్నట్లు కరస్పాండెంట్ పీవీ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ జి.మల్లికార్జునరెడ్డి, ప్రిన్సిపాల్ చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కాకాణిని కలిసిన వైఎస్సార్ సీపీ నేతలు



మంత్రి కాకాణితో తర్లుపాడు మండల వైఎస్సార్ సీపీ నాయకులు

తర్లుపాడు: వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లిలో తర్లుపాడు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వైఎస్సార్ రైతు భరోసా సహాయం, ఆర్‌బీకేల ద్వారా అందిస్తున్న విత్తనాలు, ఎరువులు వల్ల లబ్ధి పొందుతున్న వైనాన్ని మంత్రికి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో గొల్లపల్లి సర్పంచ్ రామిరెడ్డి, బీసీ నాయకులు శేషయ్య, దేవిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎంపీడీవోకు ఘన సన్మానం



ఎంపీడీవో దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు

కంభం: మండలంలో ప్రజలకు మెరుగైన సేవలందించిన ఎంపీడీవో ప్రసాద్ బాబు మన్ననలు పొందారని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. కంభం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేస్తున్న ప్రసాద్ బాబును బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు, ఇతర నాయకులు ఎంపీడీవో దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లిజ్యోతి, అర్ధవీడు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, తహసీల్దార్ శైలేంద్రనాథ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సర్పంచులు బోడయ్య, మహబూబ్‌పీరా, రసూల్, మహమ్మద్ బాష, మద్దు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం



రిటైర్డ్ ఉపాధ్యాయ దంపతులను సన్మానిస్తున్న ఎంఈవోలు

యర్రగొండపాలెం: స్థానిక ఎంపీపీ ఎస్(ఎస్టీ) పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అన్నంరాజు మురళీకృష్ణ బుధవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా ఎంఈవోలు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ముందుగా మురళీ కృష్ణ దంపతులను మేళతాళాలతో ఊరేగించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు జ్ఞాపికలు అందజేశారు. ఎంఈవోలు పి.ఆంజనేయులు, మల్లు నాయక్, ఉపాధ్యాయులు సునియం, హేమలత, పద్మావతి, హెప్సీ, శంకర్‌నాయక్, యూటీఎఫ్ నాయకులు వెంకటేశ్వరనాయక్, శ్యాంరాజ్, రవికుమార్, బాబులు నాయక్, నాగయ్య పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

త్రిపురాంతకం: అక్రమంగా రెండు బైక్‌లపై తరలిస్తున్న 200 బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. గుమ్మా అంజయ్య, పుల్లగొర్ల నరసింహులు, కొండ్రు రామారావు, దూదేకుల మీరావలిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరిలో వైన్ షాపులో పనిచేస్తున్న ముగ్గురు సిబ్బంది ఉన్నట్లు సమాచారం.